


# ప్రజాజ్యోతి

# ఆదిలాబాద్

## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం 28 సెప్టెంబర్ 2025  పేజీలు : 12


## గ్రూప్ 1 ఫలితాలలో మెరిసిన సింగరేణి కుసుమం

## అసిస్టెంట్ ట్రెజరీ అధికారిగా శివ శంకర్ వరప్రసాద్



సింగరేణి గనిలో పనిచేస్తున్న ఈ.పీ అపరేటర్ గా విధులు నిర్వర్తిస్తున్న సింగరేణి కార్మికుడు ఆనంద్ – శైలజ దంపతుల కుమారుడు శివ శంకర్ వరప్రసాద్ గ్రూపు 1 లో మెరిశాడు. గురువారంతెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన గ్రూప్ 1 పరీక్షల ఫలితాలలో తుంగపిండి శివశంకర వరప్రసాద్ జిల్లా అసిస్టెంట్ ట్రెజరర్ ఆఫీసర్ గా ఉద్యోగం సాధించాడు. మందమర్రికి చెందిన తుంగపిండి ఆనంద్ రామగుండం రివిజన్ ఓసీపీలో ఏపీ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. వీరి కుమారుడే శివశంకర వరప్రసాద్. ప్రాథమిక విద్య సింగరేణి పాఠశాలలో చదువుకొని ఇంటర్ కరీంనగర్ లో డిగ్రీ హైదరాబాదులో సెంట్రల్ యూనివర్సిటీలో పూర్తి చేశాడు. చిన్నతనం నుండే తనకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ముందుకు సాగాడు. ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో గ్రూప్ 1కు ప్రిపేర్ అయ్యాడు. గ్రూప్ వన్ నోటిఫికేషన్ రావడంతో ఒక ప్రణాళిక బద్ధంగా చదివి పరీక్షకు హాజరు కాగా రాష్ట్ర స్థాయిలో 448 ర్యాంకు సాధించాడు. శుక్రవారం ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన ఫలితాల్లో అసిస్టెంట్ ట్రెజరర్ అధికారిగా ఎంపికయ్యాడు. ఈ జాబ్ కు శివశంకర్ వర ప్రసాద్ ఎంపిక కావడంతో అతని తల్లిదండ్రులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా శివశంకర వరప్రసాద్ మాట్లాడుతూ తాను ఇక్కడితో ఆగిపోనని ఇంకా కష్టపడి ఇష్టంగా చదివి సివిల్స్ రాసి ఐఏఎస్ కొట్టడమే తన లక్ష్యమని చెప్పుకొచ్చారు.

## క్షయ వ్యాధిపై సామాజిక అవగాహన కలిగి ఉండాలి

### వైద్యాధికారి డాక్టర్ జాహ్నవి



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):**

క్షయ వ్యాధిపై సామాజిక అవగాహన కలిగి ఉండాలని వైద్యాధికారి డాక్టర్ జాహ్నవి, మున్సిపల్ కమిషనర్ జి రాజు అన్నారు. శనివారం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డ్ సింగరేణి డిస్పెన్సర్ నందు ప్రధానమంత్రి టీబి ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారి డాక్టర్ జాహ్నవి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి ముఖ్య అతిథులుగా క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ జి రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి, మాజీ ఎంపిటిసి పుల్లూరి కల్యాణ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ జాహ్నవి మాట్లాడుతూ క్షయ వ్యాధిపై సరైన అవగాహన లేకపోవడంవల్ల చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వ్యాధి ప్రాథమిక దశలోనే చికిత్స పొంది రెగ్యులర్‌గా మందులు తీసుకుని, సరైన పౌష్టికాహారం తీసుకుంటే వ్యాధిని నివారించవచ్చున్నారు. వ్యాధి లక్షణాల్లో ముఖ్యంగా రెండు వారాలకు పైగా దగ్గు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ తెమడ పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని తెలిపారు. క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ, చికిత్స పూర్తయ్యే వరకు ప్రతినెల 1000 చొప్పున పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని ఆమె తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఈ వ్యాధి తొందరగా వ్యాపిస్తుందని, అందుకు అన్ని రకాల పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గం అన్నారు. సత్వరమే వ్యాధి నిర్ధారణ జరిగి చికిత్స ప్రారంభించి వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చుని తెలిపారు. తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తి చెందే ఈ వ్యాధి, మద్యం సేవించే వారికి పొగాకు నమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో అవసరం ఉన్నవారికి అన్ని రకాల పరీక్షలు నిర్వహించి ఎక్స్ రే అవసరం ఉన్నవారిని మంచిర్యాల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి 102 వాహనం ద్వారా పరీక్షల నిమిత్తం తీసుకువెళ్లడం జరిగిందన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రాజు మాట్లాడుతూ క్యాతనపల్లి మున్సిపాలిటీలో క్షయ వ్యాధి నివారణకు ఎక్కడ క్యాంపు నిర్వహించిన మున్సిపల్ నుంచి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ చికిత్సలో భాగంగా ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు పెంచిందని అన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి చెన్నూర్ నియోజకవర్గంలో ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.ఈ శిబిరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణ, సారయ్య, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూపర్వైజర్ సురేఖ, టిబి సూపర్వైజర్ కుమార్, ఏఎన్ఎం పుష్పలత, రాజేశ్వరి, పద్మ, భారతి ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




# సింగరేణి కార్మికులకు శుభవార్త

## సింగరేణి లాభాల వాటా ఈ నెల 29న కార్మికుల ఖాతాలలో జమ

**మంచిర్యాల ,27,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )**



సింగరేణి కార్మికులకు శుభవార్త. ప్రభుత్వం ప్రకటించిన సింగరేణి లాభాల్లో టాను ఉద్యోగులకు చెల్లించ దానికి ఉతర్వులు జారి చేసింది . సింగరేణి విదుల చేసిన ఉత్తర్వు వివరాల ప్రకారం ..సింగరేణి సంస్థలో 2024–25 ఆర్థిక సంవత్సరానికి కంపెనీ పన్ను తర్వాత వచ్చిన లాభంలో 34 శాతం వాటాను ఉద్యోగులకు ప్రత్యేక ప్రోత్సాహకంగా పంపిణీ చేయాలని సింగరేణి యాజమాన్యం నిర్ణయించింది. ఈ నిర్ణయం తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు, ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు . ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం, ఉత్పత్తి , ఉత్పాదకత లక్ష్యాలను సాధించడానికి కృషి చేసిన ఉద్యోగులను ప్రోత్సహించడం మని తెలిపారు .

**ప్రోత్సాహకం వివరాలు.....**

మొత్తం కేటాయింపు ప్రకారం ఈ ప్రత్యేక ప్రోత్సాహకం కోసం మొత్తం 802.40 కోట్లను కేటాయించారు. లబ్ధిదారులైన సింగరేణి ఉద్యోగులకు ఈ బోనస్ ద్వారా సుమారు 41,000 మంది పర్మనెంట్ ఉద్యోగులు అలాగే 30,000 మంది కాంట్రాక్ట్ కార్మికులు ప్రయోజనం పొందుతారు0. ఒక్కో పర్మనెంట్ ఉద్యోగికి సగటున 1 లక్ష 95 వేల 610 లను అందుకుంటారు. ఇక అర్హత ల ప్రకారం 2024–25 ఆర్థిక సంవత్సరంలో 100 లేదా అంతకంటే ఎక్కువ మస్టర్లు పూర్తి చేసిన ఎన్ సి డబ్లు ఏ ఉద్యోగులు , ఎగ్జిక్యూటివ్‌లు ఈ ప్రోత్సాహకానికి అర్హులు. కొన్ని నిబంధనలతో ట్రెయినీలు కూడా అర్హులుగ పరిగణించారు . ప్రోత్సాహకం పంపిణీ విధానం ప్రకారం ఈ మొత్తం మూడు భాగాలుగా విభజించి ఉద్యోగులకు చెల్లిస్తారు. హాజరు (అటెండెన్స్ ) ఆధారంగా 85.30 శాతం వాటా కింద 684.44 కోట్లను పంపిణీ చేశారు . అండర్‌గ్రౌండ్ గనుల ఉద్యోగులకు ఒక్కో మస్టర్‌కు 805.37, ఓపెన్‌కాస్ట్ (ఉపరితల ) ప్రాజెక్టులు,ఎస్టిటిపి ఉద్యోగులకు ఒక్కో మస్టర్‌కు 637.58, సర్ఫేస్ విభాగాల ఉద్యోగులకు ఒక్కో మస్టర్‌కు 588.53, చొప్పున ఇస్తారు .ఇక వ్యక్తిగత పనితీరు ఆధారంగా 0.70 శాతం వాటా – 5.61 కోట్లు గ విభజించారు . నెలవారీగా ఇన్సెంటివ్ స్కీమ్స్‌లో ప్రయోజనం పొందిన ఉద్యోగులకు ఇది వర్తిస్తుందని, యితే ట్రెయినీలు దీనికి అర్హులు కారన్నారు సమూహ పనితీరు (గ్రూప్ పెర్ఫార్మెన్స్ ) ఆధారంగా 14 శాతం వాటా 112.33 కోట్లను మైన్, ఏరియా లేదా కంపెనీ స్థాయిలో ఉత్పత్తి లక్ష్యాలను సాధించినందుకు ఈ మొత్తాన్ని చెల్లిస్తారు. ఈ సర్క్యులర్ ద్వారా, 2024–25 సంవత్సరంలో 69.01 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించినందుకు ఉద్యోగుల కృషిని గుర్తిస్తూ ఈ బోనస్‌ను అందిస్తున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది.

## ఆర్ కె 6 గనిలో శ్రీ దుర్గా మాత ( మైసమ్మ తల్లి) ఆలయంలో..

### ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలలో శ్రీ దుర్గా మల్లికార్జున స్వామి కల్యాణం

**మంచిర్యాల ,27,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)**




శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్ కె 6 గనిలో శ్రీ దుర్గా మాత ( మైసమ్మ తల్లి) ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ దుర్గా మల్లికార్జున స్వామి కళ్యాణాన్ని శనివారం భక్తి,శ్రద్ధలతో జరిపించారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ కాదాసి శ్రీనివాస్ దంపతులు, ఫిట్ సెక్రటరీ సంఘం సదానందం దంపతులు, ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ మోహన్ పటేల్ దంపతుల చేతుల మీదుగా ఈ కళ్యాణాన్ని జరిపించారు .. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఎస్కే బాజీ సైదా, యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ముస్కే సమ్మయ్య, వీరభద్రయ్య, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కిషన్రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సురేందర్, సర్వేయర్ సతీష్, రామచంద్రర్ నరసయ్య, కే నగేష్, రమేష్ ,రవికుమార్, లక్ష్మయ్య ,లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు, కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు

## కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించారు

### పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,

**మంచిర్యాల ,27,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)**



కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించారని పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., అన్నారు . ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా గారు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రామగుండము పోలీస్ మిషనరేట్ లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శనివారం నిర్వహించారు .ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ, స్వరాష్ట్ర సాధనలో అలుపెరగని కృషి చేసిన గొప్ప వ్యకి అని అన్నారు . కొండా లక్ష్మణ్ బాపూజీ గారు మహనీయుడని, మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఇంటిని, ఆస్తులను దానం చేశారని, స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఐదు దశాబ్దాలుగా అలుపెరగని కృషి చేశారని, దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. కొమరంభీం జిల్లా, వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించారు. 1952 ఎన్నికల్లో తొలిసారి ఆసిఫాబాద్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన కొండా లక్ష్మణ, తర్వాత 1967, 1972లో భువనగిరి నుంచి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించారు. 1957–60 వరకు ఉమ్మడి రాష్ట్రం డిప్యూటీ స్పీకర్‌గా, అనంతరం దామోదరం సంజీవయ్య క్యాబినేట్‌లో ఎక్సైజ్, చేనేత, చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రిగా, బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో కార్మిక, సమాచార శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారన్నారు . 1969 తెలంగాణ తొలి దశ ఉద్యమంలో కీలక భూమిక పోషించారని, తెలంగాణ కోసం ఉద్యమించి, ఉద్యమకారులతో ఇందిరాపార్కు వద్ద సత్యాగ్రహ దీక్ష, ఢిల్లీలో జంతర్‌మంతర్‌లో సత్యాగ్రహం చేయడం ఆయన పోరాట స్ఫూర్తికి నిదర్శనమని, ప్రత్యేక రాష్ట్రం ఇవ్వకపోతే సమాంతర ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని తేల్చిచెప్పారని వారి జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శం అన్నారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్ గౌడ్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, శేఖర్, సిసి హరీష్, సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డుపై గుంతలు పూడ్చిన యువకులు

-కౌఠ బి వివేకానంద యూత్ సభ్యుల సామాజిక సేవ

-ప్రమాదాల నివారణకు తమ వంతుగా చేయూత





బోథ్, సెప్టెంబర్,27 (ప్రజా జ్యోతి)

బోథ్ మండలం లోని పొచ్చేర క్రాస్ రోడ్డు నుండి సోనాల మండల కేంద్రం మీదుగా మహారాష్ట్ర వైపుకు వెళ్లే అంతరాష్ట్ర రహదారిపై కనుగుట్ట, కౌట బి గ్రామాల సమీపంలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఈ అంతరాష్ట్ర మార్గం గుండా నిత్యం వందలాది వాహనాలు తమ రాకపోకలను కొనసాగిస్తుంటాయి. ఈ గుంతల కారణంగా ఇప్పటికే ఈ మార్గంలో పదుల సంఖ్యలో వాహనదారులు ప్రమాదాలకు గురై ఆస్పత్రి పాలయ్యారు. గుంతలను తప్పించే క్రమంలో కొందరు, గుంతలు ఏర్పడక మరికొందరు ప్రమాదాలకు గురవుతున్నారు. గుంతల కారణంగా ఇటీవలే ఓ ప్రైవేట్ బస్ బోల్తా పడింది. గుంతల కారణంగా మరిన్ని ప్రమాదాలు జరగకుడదనే సదుద్దేశంతో సామాజిక బాధ్యతగా కౌట బి గ్రామానికి చెందిన వివేకానంద యూత్ సభ్యులు శనివారం గుంతలను పూడ్చివేశారు. వివేకానంద యూత్ సభ్యులు. ఈ సామాజిక కార్యక్రమం పట్ల ఈ మార్గం గుండా రాకపోకలను కొనసాగించే వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఖానాపూర్ ప్రభుత్వాసుపత్రిలో మహిళ డాక్టర్ల బతుకమ్మ సంబరాలు




ఖానాపూర్ సెప్టెంబర్ 27( ప్రజా జ్యోతి )

ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో బతుకమ్మ పండగ సందర్భంగా మహిళా డాక్టర్లు శనివారం బతుకమ్మను పేర్చి సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు సందర్భంగా బతుకమ్మ పాటలు పాడి ఆడారు ఈ కార్యక్రమంలో సీనియర్ డాక్టర్ స్వర్ణ రెడ్డి మమతా రెడ్డి సౌమ్యా రెడ్డి స్రవంతి శైలజ స్పందనతోపాటు ఆస్పత్రి మహిళ నర్సింగ్ సానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా దుర్గాదేవికి బోనాలు

ఖానాపూర్ (ప్రజా జ్యోతి) రూరల్ సెప్టెంబర్ 27



నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంలో గత 26 సంవత్సరాలుగా దర్గాశరన్నవ రాత్రి ఉత్సవములు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయి ఈ సంవత్సరం శరన్నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం దుర్గాదేవికి మస్కాపూర్ గ్రామంలోని ఆడపడుచులందరూ బోనాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో దుర్గాదేవి కమిటీ సభ్యులు గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు


## హాస్టల్ కేర్ టేకర్ విధుల నుండి తొలగింపు

బోథ్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)

బోథ్ మండల కేంద్రంలోని గర్ల్స్ హాస్టల్ కేర్ టేకర్ స్వప్నను విధులనుండి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో తొలగించినట్లు శనివారం మండల విద్యాధికారి మహమూద్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ఇటీవల బాలికల వసతి గృహంలో చోటు చేసుకున్న సంఘటన దృశ్య ఆమెను విడుదల నుండి తొలగించినట్లుగా పేర్కొన్నారు. ఇట్టి ఖాళీని భర్తీ చేయడానికి డిగ్రీ ,డి.ఎడ్ లేదా బి.ఎడ్ అర్హత కలిగిన అభ్యర్థుల నుండి ఈనెల 27 నుండి 30 వరకు తమ తమ దరఖాస్తులను మండల రిసోర్స్ కేంద్రం నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు సమర్పించాలని తెలిపారు.

## బీర్ నంది లో 4లక్షల 50వెలచే దుర్గాదేవి అలంకారం 101 మహిళల చేకుంకుమ పూజలు

ఖానాపూర్ రూరల్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)



ఖానాపూర్ మండలంలోని బీర్ నంది గ్రామంలో శరన్నవరాత్రుల్లో భాగంగా దుర్గామాతకు 4 లక్షల 50 వేల కరెన్సీ నోట్లతో గ్రామస్తులు అలంకారం చేశారు ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపి గ్రామంలో శాంతి సౌభాగ్యాలు కలగాలని కోరుకున్నారు ఈ మేరకు 101 మంది మహిళల చే కుంకుమ పూజ నిర్వహించారు అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించి అట్టహాసంగా కార్యక్రమాలు జరిపించారు

## వాగ్దేవి కళాశాలలో బతుకమ్మ సంబరాలు



బోథ్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)

బోథ్ మండల కేంద్రంలోని వాగ్దేవి కళాశాల ప్రాంగణం శనివారం జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్.) ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు అత్యంత వైభవంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కళాశాల విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల, తీరొక్క పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ చేరి ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పేలా, విద్యార్థినులు బతుకమ్మ పాటలు పాడుతూ, ఆ పాటలకు అనుగుణంగా ఉల్లాసంగా నృత్యాలు చేసి సందడి చేశారు. ప్రాంగణం మొత్తం బతుకమ్మ పాటలతో, విద్యార్థినుల నృత్యాల కోలాహలంతో మారుమోగింది. బతుకమ్మ వేడుకల్లో కళాశాల కరస్పాండెంట్ ఎల్కుచి రాజశేఖర్, ప్రిన్సిపాల్ రాజనాల శ్రీనివాస్ , అధ్యాపక బృందం కుమ్మరి పోశెట్టి, ముత్యం, సతీష్, కార్తీక్, ప్రసాద్, హరీష్ రెడ్డి, దత్తు, సురేష్, దీప, మల్లిక తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో పాడైన మొక్కజొన్నను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)

మండలంలోని చామనపల్లి గ్రామంలో ఇటీవల భారీ వర్షాల వల్ల పాడైన మొక్కజొన్నను బీజే ఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శనివారం రోజున పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతులు మొక్కజొన్న పంట మొలకెత్తిందని వాపోయారు. ప్రభుత్వం నుండి ఎలాగైనా నష్టపరిహారాన్ని అందేలా చూడాలని ఎమ్మెల్యేకు రైతులు విన్నవించుకున్నారు. పాడైన మొక్కజొన్న పంటకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా చూడాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గాండ్ల చిన్నయ్య, బీజేపీ నాయకులు అడ్వాల రమేష్, సుర కంటి ముత్యం రెడ్డి, సరికెల గంగన్న, శ్రీధర్ రెడ్డి, పడిగెల సురేష్, ప్రభాకర్, రవీందర్ గౌడ్, నామ్ దేవ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు



లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)

స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం రోజున ఘనంగా జరుపుకున్నారు. అనంతరం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి స్వీట్లను పంపిణీ చేశారు.పద్మశాలి సంఘం అధ్యక్షులు మాజీ సర్పంచ్ బిట్లింగు నారాయణ మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి స్వశక్తితో ఎంతో ఎదిగిన మహోన్నతమైన వ్యక్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. స్వాతంత్ర ఉద్యమం నుంచి తెలంగాణ ఉద్యమం వరకు ఆయన చూపిన పోరాట స్ఫూర్తి మరువలేనిదని అన్నారు. అటువంటి ఉద్యమకారున్ని అందరూ ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్, మాజీ సర్పంచ్ సురకంటి ముత్యంరెడ్డి, మాజీ ఎంపీటీసీలు ఓస రాజు, అస్గర్, రాజేశ్వర్, పద్మశాలి సంఘ సభ్యులు కల్లెడ భూమన్న, గంగన్న, లక్ష్మీనారాయణ, సిరిపురం నాగేష్, సాగర్, ఆనంద్,నర్సయ్య, వినోద్, మురళి, బిట్లింగు రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చింతల్ చాంద వినాయక గుడి కి నిధులు మంజూరి చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)



చింతల్ చాందా గ్రామంలో గల ప్రసిద్ధిగాంచిన వినాయక గుడి కి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గుడి మండప నిర్మాణానికి 38 లక్షల నిధులను మంజూరు చేసి భూమి పూజ చేశారు. నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేను శాలువాతో గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు గాండ్ల చిన్నయ్య, బీజేపీ నాయకులు ఆడ్వాల రమేష్, సురకంటి ముత్యం రెడ్డి, సరికెల గంగన్న, శ్రీధర్ రెడ్డి, పడిగెల సురేష్, రవీందర్ గౌడ్, ప్రభాకర్, నాందేవ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## మైత్రి ఆసుపత్రి ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్



ఖానాపూర్ సెప్టెంబర్ 27( ప్రజా జ్యోతి )

ఖానాపూర్ పట్టణంలో శనివారం ఉదయం స్థానిక శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ మైత్రి ప్రైవేట్ ఆసుపత్రిని ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మెరుగైన వైద్య సదుపాయాలను పేద ప్రజలకు కూడా అందించేందుకు కృషి చేయాలని డాక్టర్ ఆర్ శ్రీనివాస యాదవ్ డాక్టర్ సులక్ష్మిని ఆదేశించారు వ్యాపార ధోర్నితోపాటు సామాజిక సేవ దృక్పథం ప్రతి వృత్తిలో అవసరమని తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పడగల భూషణ్ వైస్ చైర్మన్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజు రా సత్యం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొనకిన దయానంద్ పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్ షబ్బీర్ భాష సలీం ఖాన్ జన్నారం శంకర్ జంగిల్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

## డబుల్ బెడ్ రూమ్‌లపై పూర్తిస్థాయి విచారణ జరిపించారు

ఎమ్మార్వో కు వినతి పత్రం



ఖానాపూర్ సెప్టెంబర్ 27( ప్రజా జ్యోతి )

ఖానాపూర్ పట్టణంలోని కొమరం భీమ్ చౌరస్తా లో నిర్మించిన డబుల్ బెడ్ రూంలో అనర్హులకు ఆస్తిపరులకు కేటాయించిన అవకతవకలపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని శనివారం ఎమ్మార్వో సుజాతకు వినతిపత్రం సమర్పించారు 408 బెడ్ రూంలో కోర్టులో ఫిర్యాదు చేసిన వాటిపై కేవలం 31 మందిని అనర్హులుగా తొలగించడం తప్పని ఇంకా 165 మంది అనర్హులు ఉన్నారని వామపక్ష నేతలు పసుపుల వెంకన్న సునారికారి రాజేష్ అల్లెపు పీటర్ లు ఎమ్మార్వో కు తెలిపారు ఆధార్ కార్డు ఆధారంతో పూర్తిస్థాయిలో విచారణ జరిపించి అనర్హులను తొలగించి అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు ఇందులో లింగన్న రాధా సురేష్ మాజిద్ షాదుల్లా కౌసర్ కమల ఆదర్శ్ కల్పన గౌస్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



బోథ్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)

స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి వేడుకలను ఘనంగా బోథ్ మండలంలోని దన్నూర్ బి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ అడుగుజాడల్లో నడవాలని ఆయనలో ఉన్న ఉద్యమ స్ఫూర్తిని అందరం తీసుకోవాలని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బోథ్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు, ఆసాల సదాశివ్, పాముల గంగారం, రాంబత్తుల రాజేశ్వర్, ఎర్రన్న, శంకర్, నారాయణ, రాజేశ్వర్, గణేష్, సాయికిరణ్, రమేష్, మోర స్వామి, రవీందర్, సంతోష్, రామ్, కన్నయ్య, డి నారాయణ రెడ్డి, జగన్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా సామూహిక కుంకుమార్చనలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 27 ,( ప్రజాజ్యోతి )



నిర్మల్ జిల్లా కేంద్రంలోని బాగులవాడ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో గత 45 సంవత్సరాలుగా దుర్గా శరన్నవరాత్రి ఉత్సవములు నిర్విఘ్నంగా కొనసాగుతున్నవి. ఈ సంవత్సరం దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం రాత్రి శ్రీ మహాలక్ష్మి అవతారం సందర్భంగా సామూహిక కుంకుమార్చనలు వైభవంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ఉత్సవ నిర్వాహకులు చక్కటి ఏర్పాట్లు చేశారు. దాదాపు 100కు పైగా మహిళలు కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పేద పండితులు ఇందుర్తి ఆచార్య కళ్యాణ్ అలాగే ఇమ్మడి సంతోష్ కుమార్ మంత్రోచ్చారణల మధ్య వైభవంగా జరిగింది కార్యక్రమంలో చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలు భక్తిశ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన చేశారు. అనంతరం అర్చకులు భక్తులకు ఆశీర్వచన చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఏజేన్సీలో బెల్ట్ షాపులపై పోలీసులకు ఎందుకంత ప్రేమ

**ఏజెన్సీలో మద్యం బెల్ట్ షాపు లను ఎత్తి వేయాలి**

**లేని పక్షంలో ఆ షాపులపై ప్ర త్యక్ష దాడులు చేస్తాం**

**దానికి పోలీసులే బాధ్యత వ హిం చాలి**

**తుడుందెబ్బ బోథ్ డివిజన్ అధ్యక్షుడు ఆత్రం మహేందర్**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 27, (ప్రజా జ్యోతి)





ఆదిలాబాద్ జిల్లా ఏజెన్సీ మం డల కేంద్రమైన ఇచ్చోడలో వి చ్చలవిడిగా బెల్టు షాపులను తెరిచి బహిరంగంగా, అక్రమం గా మద్యం విక్రయిస్తున్నా పోలీసులు, ఎక్సైజ్ అధికారులు ఎందుకు పట్టించు కోవడం లే దని, వాటిమీద వారికి ఎందు కు అంత ప్రేమ అని ఆదివాసి హక్కుల పోరాట సమితి (తు డుందెబ్బ) బోథ్ డివిజన్ అధ్య క్షుడు ఆత్రం మహేందర్ ప్రశ్నిం చారు. శనివారం సాయంత్రం స్థానిక కొమరం భీమ్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ ఏజెన్సీ ప్రాంతాలలో గి రిజన చట్టాలు అడ్డు రావడం వల్ల మద్యం షాపుల ఏర్పాటు కు ప్రభుత్వం అనుమతి ఇవ్వ డం లేదని, కానీ పోలీసులు, ఎ క్సైజ్ అధికారులు మద్యం వ్యా పారులతో కుమ్మక్కు అయి అ క్రమ మద్యం షాపుల (బెల్ట్ షా పులు)ను కొనసాగిస్తూ గిరిజ నుల చట్టాలకు తూట్లు పొడు స్తున్నారని, చట్టాలను కాపాడే వారే గిరిజన చట్టాలకు వ్యతి రేకంగా వ్యవహరించడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నిం చారు. ఏజెన్సీ మండల కేంద్ర మైన ఇచ్చోడలో విచ్చలవిడిగా తెరిచిన బెల్ట్ షాపుల వల్ల మ హిళలు, రోడ్లపై నడవ డానికి జంకు తున్నారని, యువత చె డిపోతున్నారని అన్నారు. ఒక వైపు నేటి యువత మత్తు ప దార్థాలకు దూరంగా ఉండాలని హితవు చెబుతూ, మరోవైపు ఆ మత్తు పదార్థాల విక్రయాల ను ప్రోత్సహించడం దేనికి సంకే తం అని ప్రశ్నించారు. తక్షణ మే ఏజెన్సీ మండల కేంద్రమైన ఇచ్చోడలో విచ్చల విడిగా వెల సిన మద్యం బెల్టుషాపుల పట్ల ఉన్నతాదికారులు జోక్యం చే సుకోవాలని, ఏజెన్సీ లో అక్ర మ దందాను ప్రోత్సహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇచ్చోడలో ఉన్న మ ద్యం బెల్ట్ షాపులను మూసి వే యాలని, లేని పక్షంలో ఆషాపు లపై దాడులు చేసి మేమమూ సి వేస్తామని, దానికి పోలీ సు లు, ఎక్సైజ్ అధికారులే బా ధ్య త వహించాలని అన్నారు. ఈ సమావేశంలో పలువురు తు డుందెబ్బ నాయకులు, మేడి గూడ సార్ మేడి, మేస్రంశంబు, నైతం శంకర్ తోటి సంఘం జి ల్లా అధ్యక్షుడు, చాకటి పవన్, కాత్లె విట్టల్ రాయి సెంటర్ స లహా దారులు, పెందూర్ గణ పతి తదితరులు పాల్గొన్నారు.

# చట్ట బద్దత లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలగిం చాలి

**జోరు వానలో మహాపాదయా త్ర చేపట్టిన ఆదివాసీలు**

**జోరు వానలోనూ కూడా మహి ళా లోకం తగ్గని ఆదివాసుల హోరు.. ఆదివాసీల మహా పాదయాత్ర**

**ఎస్టీ జాబితా నుంచి లంబాడా లను తొలగించే వరకు ఉద్య మం చేపడుతాం**

**స్థానిక ఎన్నికలలో లంబాడీల కు ఎస్టీ సర్టిఫికెట్ అందిస్తే ఎ న్నికలను బహిష్కరిస్తాం**

**తుడుందెబ్బ రాష్ట్రకార్య నిర్వా హక అధ్యక్షులు గోడం గణేష్.. తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు పెందూర్ దాది రావు**





ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 27, (ప్రజా జ్యోతి)

చట్టబద్ధతలేని లంబాడీలను తక్షణమే ఎస్టి జాబితా నుంచి తొలగించాలని ఆదివాసి హ క్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షుడు గోడం గణేష్ జిల్లా అధ్యక్షుడు దాది రావు డిమాం డ్ చేశారు.ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలో జోరు వానలో కూడా లెక్క చెయ్య కుండా ఆదివాసుల హోరు త గ్గలేదు. ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించే వర కు ఉద్యమం చేపడతామని తుడుందెబ్బ రాష్ట్ర కార్య ని ర్వహణ అధ్యక్షుడు గోడం గణే ష్ అన్నారు. శనివారం అదిలా బాద్ జిల్లా భీంపూర్ మండల కేంద్రంలో రాయి సెంటర్ ఆది వాసి 9 తెగలు తుడుం దెబ్బ ఇతర సంఘాల ఆధ్వర్యంలో లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాం డ్ చేస్తూ స్థానిక గాంధీ చౌక్ నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు మహా పాదయాత్ర నిర్వ హించారు. అనంతరం ఏర్పా టు చేసిన కుంమురం విగ్రహాని కి పూల మాలవేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వహణ అధ్యక్షు లు గోడం గణేష్ మాట్లాడు తూ బతుకు దెరువు కోసం ఆ క్రమంగా వలస వచ్చిఆదివా సులకు దక్కవలసిన విద్యా, ఉద్యోగ, ఉపాధి, అభివృద్ధి సం క్షేమ పథకాలు అటెండర్ నుం డి ఐఏఎస్ ఆఫీసర్ వరకు అ న్ని లంబాడాలు దోచుకుపోతు న్నారని, ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలపై దాడి చేస్తూ ఆదివాసిల భూములను బల వంతంగా లాక్కుంటున్నారని ఆరోపించారు. ఆదివాసి మహి ళలను మాయ మాటలు చెప్పి బలవంతంగా పెళ్లిళ్లు చేసుకుం టున్నారని, లంబాడీలను వెం టనే తొలగించాలన్నారు. సు ప్రీం కోర్టు కోరిన నివేదిక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పం పించి ఆదివాసీల పక్షాన నిలబ డాలని కోరారు. ఆక్రమంగా వ లస వచ్చి నివసిస్తున్న లంబా డాలను ఎస్టీ కులదృఢీకరణ పత్రాలు జారీ చేయకూడదని డిమాండ్ చేశారు. మేధావులు,



విద్యావంతులు, బుద్ధి జీవు లు, అందరు కూడా ఆదివాసి ల పక్షాన నిలబడి ఆదివాసు లకు న్యాయం జరిగే విధంగా నిలబడాల్సిన అవసరం, సమ యం ఆసన్నమైందని, అమా యకమైన ఆదివాసులు అక్రమ వలసలు వచ్చిన టువంటి లం బాడాలు వారి రిజర్వేషన్లను దొంగలించి విద్యా, ఉద్యోగం, రాజకీయం ఉపాధి అవ కాశా లు సంపూర్ణమైన రిజర్వేషన్ లు దోచుకున్నారని, ఈ రోజు ఆదివాసులు 50 సంవత్సరాల నుంచి అట్టు అడుగున నెట్టి య బడ్డారని, ఆదివాసులు ఇ ప్పటికి కూడా జల్, జంగల్, జ మీన్ కొరకు, భుక్తి కొరకు, వి ముక్తి కొరకు స్వచ్ఛ సమాన్త్వం భుక్తి కొరకు కొరకు పోరుబాట పడుతున్నారని, ఆదివాసీలకు అందాల్సిన సంక్షేమ ఫలాలు అన్ని రాజ్యాంగపరంగా, ఉద్యో గాల పరంగా, ఉపాధి పరంగా రాజకీయంగా సర్వ హక్కుల ను, లంబాడాలూ దోచుకుని వారు అభివృద్ధి చెంది, నేడు రాజకీయ పార్టీలకు భయపెట్టే విధంగా ఎదిగినారని అన్నారు. ఈరోజు లంబాడీలు సామాజి కంగా, ఆర్థికంగా,విద్యాపరంగా ఎంతో ఉన్నతమైన స్థలంలో ఉ న్నారని, ఈ దేశానికి, రాష్ట్రాని కి వారి ద్వారా ఆదివాసుల ఉ నికిని కోల్పోయే ప్రమాదంలో ఉన్నదని, ఈ విషయాన్ని మే ధావులు,విద్యావంతులు, ప్రతి రాజకీయ నాయకులు గ్రహించే ఆదివాసీల పక్షాన నిల బడా లని ఆదివాసి హక్కుల పోరా ట సమితి దెబ్బ రాష్ట్ర కమిటీ తరపున విజ్ఞప్తి చేశారు.నేడు భీంపూర్ మండలంలోని మ హారాష్ట్ర నుంచి వలస వచ్చి ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, ఎస్టి కుల ధ్రువకరణ పత్రాలు సం పాదించుకొని, మా విద్యా, ఉ ద్యోగ, ఉపాధి కోల్పోయే అవ కాశాలు ఉన్నాయి కాబట్టి ఇట్టి విషయంపై ఎమ్మార్వో దృష్టి సారించి వారికి కులదృవీకరణ పత్రాలు జారీ చేయకూడదని, ఆదివాసి పక్షాన విజ్ఞప్తి చేస్తు న్నామన్నారు. రాజకీయ పార్టీ లకు ఆతి థింగా శాంతి యు తంగా రాజ్యాంగ బద్ధంగా న్యా యం జరిగే వరకూ పోరాడదా మని, ప్రతి ఒక్కరు కూడా ఈ పోరాటానికి సహకరించాలని కోరారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లం బాడీలకు ఎస్టీ సర్టిఫికెట్ వద్ద న్నారు. ఎస్టీ సర్టిఫికెట్ ఇస్తే ఎ న్నికలను బహిష్కరిస్తామని హెచ్చరించారు. అనంతరం త హసిల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ పంద్రం రాందాస్, నర్సింహు లు అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో పెందోర్ దాదిరావు తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు, కుంర సుధాకర్ మాజీ జడ్పీటీసీ భీం పూర్, కూడమేత సంతోష్ మా జీ ఎంపీపీ భీంపూర్,మాడవి పాండురంగ్ తుడుందెబ్బ మం డల అధ్యక్షులు, మడావీ నాగో రావ్ తుడుందెబ్బ ప్రచార కా ర్యదర్శి భీం పూర్, సిడాం పు రుషోత్తం తుడుందెబ్బ మండ ల ప్రధాన కార్యదర్శి, ఆత్రం పింటూ కొలం సంఘం మండ ల అధ్యక్షులు, మడావి లింబా జీ మాజీ సర్పంచ్,గేడం శంకర్ మాజీ సర్పంచ్,సుర్పం అరుణ్ రాయి సెంటర్ ఖజ్నాడర్, రా యిసిడాం మణిక్ రావు వడ్గం సార్మేడి,మెస్రం హన్ను అందర్ బంద్ సార్మేడి, మెస్రం సురేష్ మాజీ ఉప సర్పంచ్, ఆత్రం భరత్ తుడుందెబ్బ తాంసి మండల అధ్యక్షులు, ఆత్రం భుజంగరావు ఆదివాసీ రైతు సంఘం ఆదిలాబాద్ డివిజన్ అధ్యక్షులు, మండలంలోని గ్రా మాలకు చెందిన 9 తెగల ఆది వాసి గ్రామాల పెద్దలు నాయ కులు తదితరులు పాల్గొన్నా రు.

## పాత మంచిర్యాల రామలింగేశ్వర ఆలయంలో ఘనంగా మహా చండీయాగం

మంచిర్యాల ,27,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)



పాత మంచిర్యాల రామలింగేశ్వర ఆలయంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవంలో భాగంగా శనివారం మహా చండీయాగం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు బుడి అరుణ్ శర్మ ఆధ్వర్యంలో 40 మంది వేద బ్రాహ్మణులు 27 హోమగుండాలలో యాగాన్ని 108 జంటలతో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రామాలయం, శివాలయం ఆలయ కమిటీ సభ్యులు యాగ నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వర్ష ప్రభావంతో ఇబ్బందులు లేకుండా చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. మాహ చండీయాగంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భవానీలు, గ్రామ పెద్దలు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పూజ అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీకి నివాళులర్పించిన జిల్లా బిజెపి అధ్యక్షులురితిష్ రాథోడ్



ఖానాపూర్ సెప్టెంబర్ 27( ప్రజా జ్యోతి)

కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఖానాపూర్ పట్టణంలోని పద్మశాలీ సంఘ భవనంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి బిజెపి జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ నివాళులర్పించారు రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్ అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేంధర్,పట్టణ అధ్యక్షులు కీర్తీ మనోజ్ కుమార్ మరియు బిజెపి సీనియర్ నాయకులు పదాధికారులు వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అమ్మవారికి ముక్కుపుడక చెల్లించుకున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్



ఖానాపూర్ రూరల్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి )

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామానికి చెందిన జిఎఫ్ సీఎం కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి తులికి అరుణ రవీందర్ దంపతులు మస్కాపూర్ గ్రామంలోని అమ్మవారికి ముక్కుపుడక చెల్లించుకున్నారు అనంతరం దుర్గా కమిటీ సభ్యులు గ్రామస్తులు దంపతులను ఘనంగా సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు

## మస్కాపూర్‌లో చండీయాగం

ఖానాపూర్ రూరల్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి )



నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంలో శనివారం దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు చండీ దేవిగా అమ్మవారిని అలంకరించి దుర్గాదేవి మండపం వద్ద అర్చకులు ఆనంద్ శర్మ ఆధ్వర్యంలోమహా చండీయాగం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మస్కాపూర్ దుర్గాదేవి కమిటీ సభ్యులు గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ ఎన్నికలకు శిక్షణ తరగతులు

ఖానాపూర్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి )



రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు గాను శిక్షణ తరగతులు ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్లో శనివారం జరిగింది ఇందులో ఆర్ఓ, ఏఆర్ఓలకు సంబంధించిన విధులు బాధ్యతలను వివరించారు నిష్పక్షపాతంగా వ్యవహరించి ఎన్నికలు సజావుగా జరిగేలా సమన్వయంతో మెలగాలని అన్నారు పోలింగ్ బూత్లకు సంబంధించిన పలు సూచనలను చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడీవో లు రమాకాంత్,రమేష్, సునీత అరుణ, ఎంపీఓ లు రత్నాకర్ రావు అనిల్, కవి రాజ్, రమేష్ రెడ్డి,విద్యాశాఖ సమన్వయ కర్తలు లింబాద్రి,లక్ష్మారెడ్డి, వినోద్,మాస్టర్ ట్రేనర్స్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## 23 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల పంపిణీ

**మంచిర్యాల నగరపాలక సంస్థ కమిషనర్ కే సంపత్ కుమార్**

మంచిర్యాల ,27,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)



మంచిర్యాల నగర పాలక సంస్థ లో కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారము దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హి సేవా – 2025 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని శనివారం నేషనల్ యాక్షన్ ఫర్ మేకనైజేడ్ శానిటేషన్ ఎకో సిస్టం ( నమస్తే) పథకంలో భాగంగా మురుగునీటి మరియు సెప్టిక్ ట్యాంకు కార్మికులను ప్రొఫైల్ చేసిన 23 మంది కార్మికులకు ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగరపాలక సంస్థ కమిషనర్ కే సంపత్ కుమార్ మాట్లాడుతూ, నమస్తే పథకం కింద మురుగునీటి అండ్ సెప్టిక్ ట్యాంక్ కార్మికులకు 5 లక్షల వరకు ఉచిత వైద్యం అలాగే 60 ఏళ్ళు నిండిన వారికి పెన్షన్ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ సంపత్ కుమార్ తో పాటు అసిస్టెంట్ కమిషనర్ మీ రాజ మనోహర్, మేనేజర్ ఎస్ కరుణాకర్, శానిటరీ సూపర్వైజర్ లింగాల కుమారస్వామి, సానిటరీ ఇన్స్పెక్టర్ వైకుంఠం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి ప్రశాంత్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయంతో పాటు అవగాహనె కమ్యూనిటి బతుకమ్మ








**ఏఎస్పీ రాజేష్ మినన్ వెళ్ళడి**
**శ్రీ రాంనగర్ కాలనీ లో మహిళలతో కలిసి**
**కమ్యూనిటీ బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నపోలీసులు**

ఖానాపూర్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి )

నిర్మల్ జిల్లా పోలీసులు బతుకమ్మ పండుగను సంప్రదాయంతో కలిపి అవగాహన సృష్టించే వినూత్న కార్యక్రమన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ప్రారంభించారు. సందర్భంగా ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్ నగర్ దుర్గామాతమండపం ముందర కమ్యూనిటీ బతుకమ్మ సంబరాలను పోలీసుల ఆధ్వర్యంలో శనివారం రాత్రి నిర్వహించారు ఈ సందర్భంగా ఎ ఎస్పీ రాజేష్ మేనన్ మాట్లాడుతూ జనరల్ గా కమ్యూనిటీ ప్రోగ్రాములు నిర్వహించిన సందర్భంలో కేవలం మగవాళ్లే పాల్గొంటున్న సందర్భంగా మహిళలకు కూడా ఇలాంటి విషయాలు అవగాహన కలగాలని ఉద్దేశంతో ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఆదేశాల మేరకు కమిటీ బతుకమ్మ కార్యక్రమాలను రూపొందించామన్నారు దీంతో ఇంటి యజమానులు ముఖ్యంగా ఇల్లాలు మహిళలే కాబట్టి వారికి అవగాహన కల్పించడం వల్ల మరింత మేలు కలుగుతుందనిఇది ఈ బతుకమ్మ సంబరాల్లో సులువు అయితుంది అన్న ఉద్దేశంతో చేపట్టామని తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళలు, యువత సమిష్టిగా పెద్ద మొత్తంలో పాల్గొన్నారు పోలీస్ బృందాలు కమ్యూనిటీ బతుకమ్మల్లో పాల్గొని సైబర్ క్రైమ్, ఫిషింగ్, ఆన్‌లైన్ మోసాలు, గంజా గస్తి ఇతర నేరాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిఐ అజయ్ కుమార్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ మహిళా ఎస్సై జ్యోతి మణి ఇతర మహిళా పోలీసులు పాల్గొని శ్రీరాంనగర్ మహిళలతో బతుకమ్మ ఆడి పాడి ఆనందపరిచారు ఈ సందర్భంగా సిహెచ్ అజయ్ కుమార్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ఐ రాహుల్ గైక్వాడ్ మహిళ ఎస్సై జ్యోతి మణిలు మాట్లాడుతూ మన పిల్లలు ఏం చేస్తున్నారో, ఎలా మంచి మార్గంలో తీసుకెళ్లాలో ప్రతి తల్లిదండ్రులు ఆలోచించాల్సిన సమయం ఇది.ఇటీవల కాలంలో మాదకద్రవ్యాలు మత్తుపదార్థాలు సైబర్ క్రైమ్ లు,ఆన్లైన్ మోసాలు మితిమీరిపోతున్న విషయం అందరికీ తెలిసిందే వీటిని అరికట్టడంలో పోలీసులుగా మా పాత్ర ఎంతుందో ప్రజలుగా అంతకంటే ఎక్కువ చురుకైన పాత్రను మీరంతా పోషించాల్సిన అవసరం ఉందని అన్నారు కమ్యూనిటీ బతుకమ్మ అంటే సమూహంగా, ఒక పల్లె, ఊరి లేదా నగర ప్రాంతంలోని మహిళలు కలిసి జరుపుకునే బతుకమ్మ పండుగ. ఇది ఒక సామూహిక ఉత్సవంగా జరగడం వలన అందరినీ కలిపే, సంస్కృతిని కాపాడటంతో పాటు, సమైక్యతను పెంచుతుంది. దీనిలో నేరాలు గురించి అవగాహన కల్పించడం వల్ల గృహిణులు పాల్గొనే కార్యక్రమం లో సైబర్ నేరాలు, ట్రాఫిక్, మాదక ద్రవ్యాలు గురించి వారికి తెలియజేయడం ద్వారా ఒక కుటుంబమే జాగృతం అవుతుంది.కమ్యూనిటీ బతుకమ్మ ఉద్దేశం కూడా అదే అని అన్నారు

**ఏఎస్పీ రాజేష్ మీనన్ ఘన స్వాగతం**

కమ్యూనిటీ బతుకమ్మ కార్యక్రమానికి ఖానాపూర్ పట్టణం శ్రీరామ్నగర్ కు విచ్చేసిన సందర్భంగా ఏ ఎస్ పి రాజేష్మినన్ కు దుర్గాదేవి కమిటీ సభ్యులు




కాలనీవాసులు ఘనంగా పుష్పగుచ్చమిచ్చి స్వాగతం పలికారు అనంతరం ప్రత్యేక పూజలు దుర్గామాత పండితులు రాఘవ శర్మ నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు కల్పించారు అనంతరం శాలువతో పోలీసులను దుర్గామాత కమిటీ శ్రీరామ్ నగర్ వాసులు సత్కరించారు ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి వ్యవస్థాపకులు అల్లాడి వెంకటేశ్వర్లు అయిందాల జనార్ధన్ కాలేరు దివాకర్ నాయిని సంతోష్ కుమార్ చంద్రహాస్ శ్రీనివాస్ గడదాసు చరణ్ షికారి లోకేష్ తదితరులు పాల్గొన్నారు


## అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకా శాలు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**
**అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 27, (ప్రజా జ్యోతి)

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తో నెలకొల్పిన అడ్వాన్స్ టె క్నాలజీ సెంటర్లలో నైపుణ్యం తో కూడిన శిక్షణ పొందడం ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తా యని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నూ తనంగా అందుబాటులోకి తెచ్చిన 65 అడ్వాన్స్ టెక్నా లజీ సెంటర్లను శనివారం హై దరాబాద్ లోని మల్లెపల్లి ఏ. టీ.సీ సెంటర్ నుండి మంత్రులు జి.వివేక్ వెంకటస్వామి, డి.శ్రీధ ర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులతో కలిసి ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చు వల్ విధానం ద్వారా లాంచ నంగా ప్రారంభోత్సవాలు చేశా రు. ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పారిశ్రా మిక శిక్షణ సంస్థ (ఐ.టీ.ఐ) ప్రాంగణంలో నూతనంగా ఏ ర్పాటు చేసిన ఏ.టీ.సీ కేంద్రా లను కలెక్టర్ గ్రంథాలయ ఛైర్మె న్ మల్లెపూల నర్సయ్య, గోవర్ధ న్ రెడ్డి లతో కలిసి ప్రారంభిం చారు.ఏ.టీ.సీ కేంద్రాలలో వివి ధ కోర్సులలో శిక్షణ అందించేం దుకు వీలుగా నెలకొల్పిన ఆ ధునిక యంత్రాలను పరిశీలిం చి మాట్లాడుతూ, ప్రస్తుత పా రిశ్రామిక అవసరాలకు అను గుణంగా, సరికొత్త సాంకేతికత అంశాలతో యువతలో నైపు ణ్యాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఏ.టీ.సీ కేంద్రాలను ఏర్పాటు చేసిందని అన్నారు. అదే సమ యంలో పారిశ్రామిక అవసరా లకు నైపుణ్యం కలిగిన అభ్య ర్థులు అందుబాటులో ఉంటా ర ని తెలిపారు. ఏ.టీ.సీ సెంట ర్ కు రూ. 4.70 కోట్ల నిధుల ను ఖర్చు చేశారని వివరించా రు. మొదటి ఏడాది ఆరు కో ర్సులలో శిక్షణ అందించడం జ రుగుతోందని, క్రమ క్రమంగా మార్కెట్ డిమాండ్ ఉన్న మరి న్ని ఆధునిక కోర్సులలో శిక్షణ అందించేలా ప్రభుత్వం ఏర్పా ట్లు చేసిందని అన్నారు. టాటా కన్సల్టెన్సీ సంస్థతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుని ఏ. టీ. సీ కేంద్రాలలో శిక్షణ ఇప్పిస్తోం దని, దీని వల్ల విజయవంతం గా శిక్షణ పూర్తి చేసుకున్న అ భ్యర్థులకు ప్లేస్ మెంట్ ఉం టుందని, ఈ అవకాశాన్నియు వతీ, యువకులు, విద్యార్థ లు సద్వినియోగం చేసుకోవా లని ఆన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధి కల్పన అధికారి మిల్కా , ఐటిఐ ప్రిన్సిపల్ పి. శ్రీనివాస్, ముత్యం రెడ్డి, ఏ. టీ. సీ కేంద్రాల ప్రిన్సిపాల్సఇన్ స్ట్ర క్టర్లు, శిక్షణ పొందుతున్న అభ్య ర్థులు , తదితరులు పాల్గొన్నా రు.

## అభయ కనకదుర్గ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం



రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):

రామకృష్ణాపూర్ పట్టణంలోని తిలక్ నగర్ అభయ కనకదుర్గ మండపంలో దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో దర్శమించిన అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ జి రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మారేపల్లి రాజయ్య, రేణుకుంట్ల పోచయ్య, మాణిక్యాల మల్లేష్, తుంగ వెంకటేష్, రేణుకుంట్ల కొమురయ్య, రేణుకుంట్ల చంద్రయ్య, కన్నూరి బానేష్, ఆరెంద సతీష్, యూత్ కమిటీ సభ్యులు మారపల్లి సాయికుమార్, రేణుకుంట్ల అఖిల్, రేణుకుంట్ల తేజ, రేణుకుంట్ల సుప్రీం, అరేంద శేషు, కవంపల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కోల్ ఇండియా సహా సింగరేణి కార్మికులకు 1 లక్షా 3 వేల పని తీరు ఆదారిత ప్రోతాహకం

**కేంద్ర బొగ్గు గనుల మంత్రి జి.కిషన్ రెడ్డి**

మంచిర్యాల ,27,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)



బొగ్గు గని కార్మికుల సంక్షేమంపై మోడీ కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నదని కేంద్ర బొగ్గు గనుల మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు . సింగరేణి సహా కోల్ ఇండియా ఉద్యోగులకు దసరా బోనస్ను ప్రకటించి ఉద్యోగుల పనితీరు ఆధారిత ప్రోత్సాహకాన్ని అందజేయనున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కోల్ ఇండియా, దాని అనుబంధ సంస్థల్లోని 2.09 లక్షల మంది కార్మికులు, సింగరేణి కాలరీస్‌లోని 38,000 మంది కార్మికుల కృషికి గుర్తింపుగా ఒక్కొక్కరికి 1 లక్షా 3 వేల చొప్పున పనితీరు ఆధారిత ప్రోత్సాహకాన్ని అందజేయనున్నట్లు వెల్లడించారు. కార్మికుల సంక్షేమంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, తమ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుందన్నారు .. ఇందులో ఉద్యోగుల బీమా కవరేజీని 1 కోటికి పెంచడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచామని, ఉద్యోగులు ఎలాంటి బీమా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. శాశ్వత ఉద్యోగులు కానివారికి కూడా బీమా రక్షణ కల్పించామని, తమ నిర్ణయాలు ఉద్యోగుల సమగ్ర సంక్షేమం వైపు ఒక ముందడుగని అభివర్ణించారు. ఎక్స్‌గ్రేషియాను కూడా 15 లక్షల నుంచి రూ. 25 లక్షలకు పెంచామని అన్నారు . కోల్ ఇండియా, దాని అను బంధ సంస్థలలో సీఎండీ నుంచి కార్మికుడి వరకు అందరికీ డ్రెస్ కోడ్ తీసుకువచ్చా మనీ తెలిపారు. పండుగ సమయంలో ప్రభుత్వం ప్రకటించిన ఈ పనితీరు ప్రోత్సాహకం ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పాలనకు నిదర్శనమని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వం, మార్గనిర్దేశనం తమకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నా యని , కోల్ ఇండియా పరివార్ భారతదేశం బలాన్ని నిరూపించిందని ఆయన కొనియాడారు. కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి, ప్రతి ఒక్కరికీ సురక్షితమైన భవిష్యత్తును నిర్మించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నరేంద్ర మోదీ 'సంస్కరణ, పనితీరు, పరివర్తన' అనే మంత్రం బొగ్గు రంగాన్ని సరికొత్త సంకల్పంతో ముందుకు తీసుకు వెళ్లడానికి ఊతమిస్తుందని అన్నారు .

## సింగరేణిలో దసరా పండుగను అక్టోబర్ మూడువ తేదీగా ప్రకటించాలి




మంచిర్యాల ,27,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)

అక్టోబర్ 2వ తేదీన గాంధీ జయంతి తోపాటు దసరా పండుగ రావడం వల్ల సింగరేణి కార్మికులకు సంబంధించి అతి పెద్ద పండుగ అయినటువంటి ఈ దసరాను అక్టోబర్ 3 వ తేదీకి మార్చాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ కమిటీ నాయకులు కోరారు . శ్రీరాంపూర్ ఏరియా సిఐటియు ఆఫీస్ లో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, సింగరేణి కార్మికుల అందరి తరపున సింగరేణి యాజమాన్యాన్ని, రాష్ట్ర ప్రభుత్వాన్ని, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలతో పాటు, గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలను సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ కమిటీగా డిమాండ్ చేస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ సభ్యులు కే.ప్రవీణ్ కుమార్, శ్రీరాంపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు కస్తూరి చంద్రశేఖర్, పెరుక సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు.

లక్షెట్టిపేట సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):



తెలంగాణ జాతిపిత మన పద్మశాలి ముద్దుబిడ్డ కీర్తి శేషులు కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి వేడుకలు లక్షెట్టిపేట మండల మరియు పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మండలంలోని, పట్టణంలోని కుల బాంధవులు మరియు వివిధ బీసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘ నాయకులు లక్షెట్టిపేట పాత బస్టాండ్ సర్కిల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... అన్నీ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు కట్ల చంద్రయ్య, వేముల రాజాగురువయ్య, బండి రాయలింగు, బైరి శ్రీనివాస్, బొప్పు కిషన్, అంకం రమేష్, వేముల చందు, గాజుల రమేష్, ముస్కాం గంగన్న, బైరి సత్యనారాయణ, పేరగాని శంకర్, హనుమండ్ల శంకర్, వేముల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగుదాం

**దశాబ్దాల పోరాటాలకు నిలువెత్తు నిదర్శనం కొండా లక్ష్మణ్ బాపూజీ**
**తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు మహేష్ వర్మ**




మంచిర్యాల ,27,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)

బాపూజీ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగుదామని, దశాబ్దాల పోరాటాలకు నిలువెత్తు నిదర్శనం కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు మహేష్ వర్మ అన్నారు .మంచిర్యాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహేష్ వర్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొని బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం టీఆర్పీ మంచిర్యాల జిల్లా నాయకులు మహేష్ వర్మ మాట్లాడుతూ, తెలంగాణ మొదటి ఉద్యమకారుడు బాపూజీ అని, తెలంగాణ సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయులని, బడుగు బలహీన వర్గాల చైతన్యానికి, వారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని అన్నారు . ఆయన చేసిన త్యాగాలు, సేవలను గుర్తు చేసారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో కీలకంగా వ్యవహరించి తెలంగాణ జాతిపితగా కీర్తిని గడించారని, పదవులకన్నా ప్రాంతానికే మొదటి ప్రాధాన్యతను ఇచ్చి, తన పదవులను వదులుకుని ఉద్యమాన్ని ఉదృతం చేసి, ప్రజలను చైతన్యం చేసారని అన్నారు. అయన జయంతి సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ముద్దు బిడ్డ, తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ ని స్ఫూర్తిగా తీసుకుని రానున్న రోజుల్లో రాజ్యాధికారం సాధించుకునేందుకు అధికారం, ఆత్మగౌరవం, వాటా నినాదంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ పనిచేస్తుందని, దీనికి అన్ని వర్గాల ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పాకాల దినకర్, దాస్యపు దీపక్, పడాల శివతేజ, సిపతి సాయి కుమార్, కొత్తూరి సంతోష్, కుంట రాజేంద్రప్రసాద్, నామాల తిరుపతి, అకెనపల్లి మధు, పెట్టం రాజేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సూర్య నగర్‌లో దుర్గామాతను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



మంచిర్యాల ,27,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)

మంచిర్యాల పట్టణం లోని సూర్య నగర్ లో శనివారం మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు దుర్గామాతను దర్శించుకుని ప్రత్యక పూజలు నిర్వహించారు . దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సూర్య నగర్ లో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు . బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కూడా దర్శించుకున్నారు .

## మంచిర్యాల లక్ష్మీనగర్‌లో ఘనంగా బాపూజీ 110 వ జయంతి వేడుకలు

**జయంతి సందర్భంగా చీరల పంపిణీ**





మంచిర్యాల ,27,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 28 వ వార్డు లక్ష్మీ నగర్ కాలనీలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ముద్దు బిడ్డ ,తెలంగాణ జాతి పిత ,మూడు తరాల ఉద్యమ నాయకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతిని మంచిర్యాల జిల్లా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికన్న ముందు బాపూజీ చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయం అయినా సామాజిక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ పోరాడాలని , బాపూజీ జీవిత చరిత్రను పాఠ్యాంశాలల్లో పొందు పరచాలని , బాపూజీ కాంశ్య విగ్రహాలను జిల్లా , మండల , పట్టణ కేంద్రాలలో ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు . మేమెంతో మాకు అంత రాజకీయ వాటా కోసం పోరాడాలని , రాబోయే స్థానిక సమస్థల ఎన్నికలల్లో మన సత్తా తెలంగాణ వ్యాప్తంగా చాటాలని అన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక అధ్యక్షుడు , శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి , బిసి జాక్ నాయకుడు గజెల్లి వెంకటయ్య, నాయకులు జంజీరల నారాయణ , దేవులపల్లి రామస్వామి , బొద్దున బాపూజీ , బోస్ , మోతె రాందాస్, మామిడాల సత్యనారాయణ , అడిచర్ల రాజేశం , పరిష శ్రీనివాస్ , చిప్ప రామస్వామి , ఎనగంటి శ్రీనివాస్, వేముల అశోక్ , విశ్రాంత సంఘం నాయకులు గూడ రాజిరెడ్డి , చొప్పదండి బాపు , బిల్ల రాజయ్య , కె పోచయ్య , ప్రేమ్ రావు తదితరులు పాల్గొన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా స్థానిక మునిసిపల్ కార్పొరేషన్ లో విధులు నిర్వహిస్తున్న పరిశుద్ధ మహిళా మణులకు చీరలను పంపిణీ చేశారు .

## అధిక ప్రమాణాలతో బొగ్గు ఉత్పత్తి జరిగేలా చూడాలి

**సింగరేణి ఈ.డి . (కోల్ మూమెంట్) అండ్ సివిఓ బి. వెంకన్న జాదవ్**



మంచిర్యాల ,27,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)

బొగ్గు ఉత్పత్తిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, అధిక ప్రమాణాలతో బొగ్గు ఉత్పత్తి జరిగేలా చ్దాలని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) అండ్ సివిఓ బి. వెంకన్న జాదవ్, ఐఆర్టిఎస్ కోరారు .భూపాలపల్లి కేటీకే ఓపెన్‌కాస్ట్–%××% గనిని శనివారం సందర్శించారు. ఈ పరిశీలనలో ఆయనతో పాటు జీఎం భూపాలపల్లి రాజేశ్వర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్శనలో ప్రధాన ఉద్దేశ్యం పిట్ హెడ్ డెలివరీ మరింతగా పెంపు దిశగా చర్యలు తీసుకోవడం. ముఖ్యంగా %+%5 గ్రేడ్ అంతేకాకుండా, జి –11 గ్రేడ్ బొగ్గును రామగుండం ప్రాంతానికి రవాణా చేసి రైలు డిస్పాచులు పెంపొందించేందుకు ప్రణాళికలు రూపొందించారు. సందర్శన సందర్భంగా అధికారులు ప్రస్తుత ఉత్పత్తి స్థితిని, రవాణా ఏర్పాట్లను, పిట్ హెడ్ డెలివరీ పెంపుకు తీసుకోవాల్సిన అదనపు చర్యలను సమీక్షించారు. రాబోయే రోజుల్లో కస్టమర్ల అవసరాలను తీర్చడమే కాకుండా, రైలు రవాణా సామర్థ్యాన్ని గరిష్ట స్థాయిలో వినియోగించుకోవాలని వెంకన్న జాదవ్ స్పష్టంగా చేశారు .

## తెలంగాణ ప్రజా ప్రభుత్వం పండుగ కానుకగా

కౌటాల 27 సెప్టెంబర్ ( ప్రజా జ్యోతి)



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి తహసీల్దార్ కార్యాలయాల్లో మరియు జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో పని చేస్తున్న భూభారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ ను పరిధిలో కాంట్రాక్ట్ ఉద్యోగులుగా గుర్తిస్తూ వేతనాలు పెంచుతూ జారి చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంకి, తెలంగాణ డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ గౌరవ శ్రీ. లిలచ్చి రెడ్డి గారికి వారి సహచరి రాష్ట్ర కమిటీ బృందానికి, మరియు తెలంగాణ రెవెన్యూ భూభారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ " గౌరవ అధ్యక్షులు శ్రీ. డాఎం లికొనగాల మహేష్ గారికి అలాగే ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ గారికి, అదనపు కలెక్టర్ రెవెన్యూ గారికి, జిల్లా రెవెన్యూ అధికారి గారికి ఎల్లవేళల మాకు మార్గదర్శనం చేస్తూ మాకు సహాయ సహకారాలు అందించిన లిరెవెన్యూ ఉద్యోగులందరికీ ఆసిఫాబాద్ జిల్లా రెవెన్యూ భూభారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ ఉద్యోగుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## మహోన్నతుడు కొండా లక్ష్మణ్ బాపూజీ



రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):

మహోన్నతుడు అచార్య కొండా లక్ష్మణ్ బాపూజీని ప్రతీ ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు వనం సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఆడెపు తిరుపతి లు అన్నారు. శనివారం రామకృష్ణాపూర్ పట్టణంలోని వర్తక సంఘం గణేష్ మండపంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి వేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వనం సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఆడెపు తిరుపతి లు మాట్లాడుతూ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 27 నవంబర్ 1915న వాంకిడి గ్రామంలో జన్మించినారని అన్నారు.వారు ప్రైమరీ అప్పర్ ప్రైమరీ చదువులు అసిఫాబాద్లో ముగించుకొని తదుపరి హైదరాబాద్ పట్టణంలో చదివి లా అనంతరం అడ్వకేట్ గా వృత్తి నిర్వహిస్తున్న సమయంలో రాజకీయాలకు ఆకర్షితుడై స్వాతంత్ర సమరంలో పాల్గొని ఉద్యమ స్ఫూర్తి తో 1952లో ఆసిఫాబాద్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందడం జరిగిందన్నారు. 1957న రెండు పర్యాయాలు భువనగిరి నుండి ఎమ్మెల్యే గెలిచి కాసు బ్రహ్మానంద రెడ్డి ముఖ్యమంత్రి హయాంలో, పీవీ నరసింహారావు క్యాబినెట్లో వివిధ రకాల మంత్రి పదవులు జౌళి శాఖ మినిస్టర్ గా కొనసాగడం జరిగిందన్నారు. 1967లో రంగారెడ్డి నుండి ఎమ్మెల్యే గెలిచి మినిస్టర్ పదవి చేస్తున్న సమయంలో తొలిదశ తెలంగాణ పోరాటంలో చురుగ్గా పాల్గొంటూ ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్ళగా అక్కడ ఉన్నటువంటి యువకులు రాజీనామా చేయాలని సూచించగా అప్పటికప్పుడు తనకున్న మంత్రి పదవికి శాసనసభ్యత్వానికి రాజీనామా చేశారన్నారు. ఆంధ్ర మహాసభలకు వ్యతిరేకంగా నైజాం నవాబులకు వ్యతిరేకంగా విరోచితంగా పోరాడి జైలు జీవితం కూడా గడిపి వారు మొన్నటికి మొన్న మలిదశ ఉద్యమంలో బి బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం ఇచ్చిన తరువాత వారికి పార్టీ కార్యాలయం లేకపోవడంతో వీరి విశాల హృదయంతో జలంధర్లో తనకున్న నివాస గృహాన్ని బిఆర్ఎస్ పార్టీకి కార్యాలయంగా ఇవ్వడం జరిగిందన్నారు. ఆ ఉద్యమ సమయంలో 95 సంవత్సరాల నిండిన ఢిల్లీలోని జంతర్ మంతర్లో తెలంగాణ సాధన కొరకు ఏర్పాటు చేసిన నిరహార దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపినటువంటి మహానుభావుడు కాబట్టి ఆయన యొక్క చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్పిస్తూ ముందు తరాలకు భావితరాలకు స్ఫూర్తిగా నిలిచే విధంగా వారి చరిత్రను పొందుపరచాలని, ఆయన జ్ఞాపకార్థం హైదరాబాద్ పట్టణంలో ఒక ఘాటు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వము వారిని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని ఈ సందర్భంగా కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ అధ్యక్షులు బొద్దుల మల్లేష్, భూర సారంగపాణి, ఆడెపు లక్ష్మణ్, సాంబారీ వెంకటస్వామి, ఇప్పకాయల లింగయ్య, వేముల అశోక్, ఉపాధ్యక్షులు అక్క పెళ్లి సమ్మయ్య, కాసర్ల ప్రకాష్,వనం యాదగిరి, కోశాధికారి వేముల వెంకటేశం, వేముల ప్రసాద్, రాజన్న జి సంతోష్, పీసుక వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సూర్య నగర్‌లో శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి మహోత్సవాల లో శివపార్వత కళ్యాణము



మంచిర్యాల ,27,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)

మంచిర్యాల పట్టణంలోని సూర్య నగర్ లో శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను ప్రతి రోజు భక్తి, శ్రద్ధలతో సూర్య నగర్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తు న్నారు. నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం అయిన ఆరవ రోజు శనివారం శ్రీ లలితా పరమేశ్వరి దేవి అమ్మవారి అవతారంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా శివపార్వతుల కళ్యాణాన్ని కూడా జరిపారు. అమ్మవారికి మహిళలు గాజుల మాలలు సమర్పించారు. కన్నుల పండుగ గా జరిగిన శివపార్వతుల కళ్యాణాన్ని చూడడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ పూజలన్నీ జ్యోతిష్య శిరోమణి బిరుదాంకితులు మహానంది అవార్డు గ్రహీత బ్రహ్మశ్రీ పూసాల విజయ శర్మ ఆధ్వర్యంలో ప్రతిరోజు అమ్మవారికి పూజలు చేస్తూ ఘనంగా నిర్వహిస్తున్నారు.

## నేటి తరానికి చాకలి ఐలమ్మ జీవితం ఒక మార్గదర్శకం

రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):



నేటి తరానికి చాకలి ఐలమ్మ జీవితం ఒక మార్గదర్శకమని రజక సంఘం అధ్యక్షుడు నడగొట్ల తిరుపతి అన్నారు. రామకృష్ణాపూర్ పట్టణంలో బిజోన్ రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయుధ పోరాటంతో పెత్తందారు అణచివేతను వ్యతిరేకిస్తూ సమానత్వం కోసం పోరాడిన మహనీయురాలు చాకలి ఐలమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నడిగొట్ల తిరుపతి, గౌరవ అధ్యక్షులు మడికంటి రాజయ్య, మహిళా అధ్యక్షులు జలిగపు రాజేశ్వరి, కోశాధికారి కంచర్ల శ్రీనివాస్, ఏజాన్ మాజీ అధ్యక్షులు పైతర ఓదెలు, మాజీ కౌన్సిలర్ పోగుల మల్లయ్య, మాజీ వార్డ్ మెంబెర్ ఆత్మకూరు మహేందర్, సభ్యులు కనకయ్య, రాకేష్, జంగంపల్లి ఓదెలు తదితరులు పాల్గొన్నారు

## అ వో ప ఆధ్వర్యంలో దేవీ నవరాత్రులు




లక్షెట్టిపేట సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి)

దేవీ నవరాత్రి ఉత్సవాలు కుల మతాలకు అతీతమని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని వాసవి మాత దేవాలయంలో అవోప ఆధ్వర్యంలో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తంబోలా ఆటకు ముఖ్య అతిథిగా వ్యవహరించిన ఆయన మాట్లాడుతూ... ఎన్నడూ లేని విధంగా లక్షెట్టిపేటలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని ఇట్టి ఉత్సవాలలో కులమతాలకతీతంగా అందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. అంతేకాకుండా దేవీ నవరాత్రులు ప్రకృతి ని పూజించే విధానంగా చూడాలన్నారు. నవరాత్రులలో బతుకమ్మ ఆట ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా పూలను దేవుడిగా కొలవడం ప్రత్యేకమన్నారు. ఈ సందర్భంగా యూనిట్ అధ్యక్షుడు కొత్త కిరణ్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలో ఏడు దేవీ మంట పాలు ఏర్పాటు చేయడం శుభసూచకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్య వ్యాపార సంఘం అధ్యక్షుడు మైలారపు సుధాకర్, జిల్లా ఆ ఉప కార్యదర్శి శ్రీనివాస్, ఆర్థిక కార్యదర్శి అక్కెనపల్లి రవీందర్, గౌరవ అధ్యక్షుడు పాలకుర్తి సుదర్శన్, సభ్యులు నరేందుల భీమన్న, కొత్త అనిల్, నరేందుల రమేష్, మాదంశెట్టి సతీష్, మాజీ కౌన్సిలర్ చింత సువర్ణ, నల్మాస్ ధనలక్ష్మి, సాయిని కవిత, పల్లెర్ల శైలజ, సౌజన్య, మరియు ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ - కొమురం భీం: నకిలీ ఆర్.ఎం.పి సర్టిఫికెట్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

కొమురం భీం జిల్లా ఆసిఫాబాద్ ఎ సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్

ఆసిఫాబాద్ పట్టణంలో నకిలీ ఆర్.ఎం.పి రిజిస్టర్డ్ మెడికల్ ప్రాసిటీనర్ ఆధారంగా కొంతమంది వ్యక్తులు క్లినిక్‌లు నడుపుతున్న ఘటన వెలుగులోకి వచ్చింది. స్థానికులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆగ్రహంగా డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోపణల ప్రకారం, కొంతమంది వ్యక్తులు నిజమైన డాక్టర్లుగా నటిస్తూ, నకిలీ సర్టిఫికెట్ల ఆధారంగా ప్రజలకు చికిత్స అందిస్తున్నారు. పేద, వృద్ధులు, స్త్రీలు చికిత్స పేరుతో ప్రమాదానికి లోనవుతున్నారు, ఇది ప్రజల ఆరోగ్యానికి గొప్ప ముప్పుగా మారింది.

ప్రజలు హెచ్చరిస్తున్నారు

ప్రజల ప్రాణాలతో ఆడే నకిలీ వైద్యులను వెంటనే గుర్తించి, కఠిన చర్యలు తీసుకోవాలి. 10 రోజుల్లోపు చర్యలు తీసుకోకపోతే, జిల్లా స్థాయిలో పెద్ద ఆందోళనలు చేపడతాం.

**ప్రజల డిమాండ్లు**

నకిలీ సర్టిఫికెట్లతో మోసం చేస్తున్న వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి.
జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఆర్.ఎం.పి సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేసి నకిలీలను గుర్తించాలి.
నకిలీ వైద్యులపై క్రిమినల్ కేసులు, జైలుశిక్షలు, భారీ జరిమానాలు విధించాలి.
భవిష్యత్‌లో ఇలాంటి మోసాలు రాకుండా జిల్లా ఆరోగ్య శాఖ, పోలీసులు కఠినంగా మానిటరింగ్ కొనసాగించాలి. స్థానికుల ఆగ్రహం

**ప్రజలు మరియు స్వచ్ఛంద సంస్థలు**

ఇలాంటి నకిలీ వైద్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.
డాక్టర్ పేరుతో మోసం చేసే వారిని వదలరాదు అని హెచ్చరిస్తున్నారు.

## 42 శాతం రిజర్వేషన్లను వర్గీకరించాలి

**మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి**

మంచిర్యాల ,27,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)



రాష్ట్ర ప్రభుత్వము స్థానిక సంస్థల రిజర్వేషన్లపై జీవో విడుదల చేయడానికి జాతీయ బీసీ హక్కుల పోరాట సమితిగా స్వాగతిస్తున్నామని మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు అన్నారు . శనివారం వారు మాట్లాడుతూ, అయితే 42 శాతం రిజర్వేషన్లను ఏబిసిడి గ్రూపులుగా వర్గకరిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తావించకపోవడాన్ని ఖండిస్తున్నామన్నారు. వర్గీకరణ లేకపోవడంతో బీసీలలో ఉన్న ఐదు కులాలకే లబ్ధి జరుగుతుందని, బీసీలలో ఉన్న చిన్న కులాలకు అవకాశం లభించాలంటే అదే వర్గీకరణతోనే సాధ్యం కాబట్టి కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ వర్గీకరణ చేస్తామని చెప్పిన హామీని అమలు చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. లేకుంటే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్. శాఖ పూరి భీమ్సేన్, చంద్రగిరి, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):

స్వాతంత్ర సమరయోధుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని శనివారం క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ జి రాజు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఆఫీసర్ కే సతీష్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

ఆసిఫాబాద్: సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి ప్రతినిధి కబీర్ అహ్మద్

జిల్లా కలెక్టర్ తాసిల్దార్ కార్యాలయలో విధులు నిర్వహిస్తున్న భూభారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ ను కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పరిగణించి,వేతనాలు పెంచుతూ జీవోజారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వాన్ని,డిప్యూటీ కలెక్టర్ అసో సియేషన్ అధ్యక్షు లు రాష్ట్ర ఉద్యోగుల జే ఏసీ చైర్మన్ లచ్చి రెడ్డికి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రే, కృతజ్ఞతలు తెలిపిన ఆసిఫాబాద్ జిల్లా రెవె న్యూ భూభారతి ఫీల్డ్ టెక్నికల్ అసోసియేషన్ ఉద్యోగులు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెవెన్యూ భారతి రెడ్డి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ అసోసి యేషన్ ఉద్యోగులు ఈ రోజు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రే,అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి,డేవిడ్ రెవెన్యూ అధికారికి.పూల బొకేలు సమర్పిస్తూ కృతజ్ఞ తలు తెలిపారు.అనంత రం జిల్లా రెవెన్యూ భూభా రతి ఫీల్డ్ టెక్నికల్. స్టాఫ్ అసోసియేషన్ ఉద్యోగులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తం గా ఉన్నటువంటి పాలనధి కారి కార్యా లయాలో,తహ సిల్దార్ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న టువంటి భూభారతి ఫీల్డ్ టెక్నికల్ ఉద్యోగులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ కానుకగా టిజిటిఎస్ పరిధిలో కాంట్రా క్టు ఉద్యోగులుగా పరిగణిం చి వేతనాలు పెంచుతూ జీవో జారీ చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి కి వారి సహచర టిజిఆర్ఎస్ఏ రాష్ట్ర కమిటీ బృందానికి అదేవిధంగా రెవెన్యూ భూభారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ అధ్య క్షులు కొనగల మహేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారు మాట్లా డుతూ!వీరందరూ మాకు మార్గదర్శనం చేస్తూ సహా య,సహకారాలు అందిస్తూ ఎల్లవేళలా అండగా ఉం టూ వీరి ఆధ్వర్యంలో ఎన లేని కృషి చేస్తూ ప్రభుత్వం మాకు టిజిటిఎస్ పరిధిలో కాంట్రాక్టు ఉద్యోగులుగా పరిగణిస్తూ వేతనాలు పెంచడానికి జీవో జారి చేయించారని అన్నారు. వీరందరికీ కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా రెవెన్యూ భూభారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ తర పున మనస్ఫూర్తిగా కృత. జ్ఞతలు చేస్తున్నామని, మాకు కాంట్రాక్ట్ ఉద్యోగు లుగా గుర్తించి వేతనాలు పెంచుతూ జీవో చేసినం దుకు ఆనందంతో హర్షం వ్యక్తంచేశారు.







# అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకా శాలు




**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**
**అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 27, (ప్రజా జ్యోతి)

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తో నెలకొల్పిన అడ్వాన్స్డ్ టె క్నాలజీ సెంటర్లలో నైపుణ్యం తో కూడిన శిక్షణ పొందడం ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తా యని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నూ తనంగా అందుబాటులోకి తెచ్చిన 65 అడ్వాన్స్డ్ టెక్నా లజీ సెంటర్లను శనివారం హై దరాబాద్ లోని మల్లెపల్లి ఏ. టీ.సీ సెంటర్ నుండి మంత్రులు జి.వివేక్ వెంకటస్వామి, డి.శ్రీధ ర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులతో కలిసి ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చు వల్ విధానం ద్వారా లాంచ నంగా ప్రారంభోత్సవాలు చేశా రు. ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పారిశ్రా మిక శిక్షణ సంస్థ (ఐ.టీ.ఐ) ప్రాంగణంలో నూతనంగా ఏ ర్పాటు చేసిన ఏ.టీ.సీ కేంద్రా లను కలెక్టర్ గ్రంథాలయ చైర్మె న్ మల్లెపూల నర్సయ్య, గోవర్ధ న్ రెడ్డి లతో కలిసి ప్రారంభిం చారు.ఏ.టీ.సీ కేంద్రాలలో వివి ధ కోర్సులలో శిక్షణ అందించేం దుకు వీలుగా నెలకొల్పిన ఆ ధునిక యంత్రాలను పరిశీలిం చి మాట్లాడుతూ, ప్రస్తుత పా రిశ్రామిక అవసరాలకు అను గుణంగా, సరికొత్త సాంకేతికత అంశాలతో యువతలో నైపు ణ్యాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఏ.టీ.సీ కేంద్రాలను ఏర్పాటు చేసిందని అన్నారు. అదే సమ యంలో పారిశ్రామిక అవసరా లకు నైపుణ్యం కలిగిన అభ్య ర్థులు అందుబాటులో ఉంటా ర ని తెలిపారు. ఏ.టీ.సీ సెంట ర్ కు రూ. 4.70 కోట్ల నిధుల ను ఖర్చు చేశారని వివరించా రు. మొదటి ఏడాది ఆరు కో ర్సులలో శిక్షణ అందించడం జ రుగుతోందని, క్రమ క్రమంగా మార్కెట్ డిమాండ్ ఉన్న మరి న్ని ఆధునిక కోర్సులలో శిక్షణ అందించేలా ప్రభుత్వం ఏర్పా ట్లు చేసిందని అన్నారు. టాటా కన్సల్టెన్సీ సంస్థతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుని ఏ. టీ. సీ కేంద్రాలలో శిక్షణ ఇప్పిస్తోం దని, దీని వల్ల విజయవంతం గా శిక్షణ పూర్తి చేసుకున్న అ భ్యర్థులకు ప్లేస్ మెంట్ ఉం టుందని, ఈ అవకాశాన్నియు వతీ, యువకులు, విద్యార్థు లు సద్వినియోగం చేసుకోవా లని ఆన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధి కల్పన అధికారి మిల్కా , ఐటిఐ ప్రిన్సిపల్ పి. శ్రీనివాస్, ముత్యం రెడ్డి, ఏ. టీ. సీ కేంద్రాల ప్రిన్సిపాల్సఇన్ స్ట్ర క్టర్లు, శిక్షణ పొందుతున్న అభ్య ర్థులు , తదితరులు పాల్గొన్నా రు.

# ఘణంగా కొండా లక్ష్మణ్ బా పూజీ జయంతి




**మహనీయునికి పూలతో నివా ళులర్పించిన అదనపు ఎస్పీ బి సురేందర్ రావు**
**మహనీయుని చేసిన సేవలను కొనియాడిన అదనపు ఎస్పి**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 27, (ప్రజా జ్యోతి)

తెలంగాణ మలిదశ తొలిదశ ఉద్యమాలలో కీలకంగా వ్యవ హరించిన ఉమ్మడి ఆదిలాబా ద్ కు చెందిన దివంగత నేత మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆదిలాబాద్ పోలీసు ముఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసి న జయంతి కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు పాల్గొని మహనీయుని చిత్రపటానికి పూలతో నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాడిన వారు బడుగు బల హీన వర్గాల ఆశాజ్యోతి తెలం గాణ తొలి ఉద్యమకారుడు దేశ స్వాతంత్ర ఉద్యమం లో నూ పాల్గొని అవే విలువలను జీవితాంతం పాటిస్తూ తెలంగా ణ రాష్ట్ర సాధన కోసం అన్ని దశల ఉద్యమాలలోను స్ఫూ ర్తిగా నిలిచారని అణగారిన వ ర్గాల హక్కుల సాధన కోసం స హకార రంగాల పటిష్టత కోసం జీవితమంతా కృషి చేసిన మ హనీయుడు కొండా లక్ష్మణ్ బా పూజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు సిహె చ్ నాగేందర్, కమతం ఇంద్రవ ర్ధన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ టి ము రళి, డి వెంకటి, ఎన్ చంద్రశేఖ ర్, పోలీసు ముఖ్య కార్యాల యం ఏవో భక్త ప్రహ్లాద్, సూప రిన్ టెండెంట్లు సులోచన, సం జీవ్ కుమార్, సీసీ కొండరాజు, సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

## గ్రూప్ -1ఉద్యోగం సాధించిన వైద్యసాయి వివేక్ నాథ్!

మంచిర్యాలరూరల్ సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి)



మంచిర్యాల పట్టణానికి చెందిన వైద్యసాయి వివేక్ నాథ్ అహర్నిశలు కష్టపడి గ్రూప్-1 ఫలితాల్లో విజయం సాధించి అసిస్టెంట్ లేబర్ కమిషనర్ గా నేడు ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు.వైద్యసాయి వివేక్ నాథ్ తల్లిదండ్రులు సైతం ప్రభుత్వ ఉద్యోగులే, ఆయన తల్లి భీమిని మండలం వేనిగాంలోని ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వర్తిస్తున్నారు.కొంతకాలం క్రితమే వారి తండ్రి మరణించారని తెలిపారు.ఆయన సైతం లక్షట్ పేటలోని ప్రభుత్వ కళాశాలలో సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వర్తించే వారని తెలిపారు. ఈసందర్భంగా వైద్యసాయి వివేక్ నాథ్ తల్లి నిర్మల మాట్లాడుతూ తమ కుమారుడు ఎంతో కష్టపడి గ్రూప్-1 ఉద్యోగం సాధించడం సంతోషంగా ఉందని,తన కుమారుడి ఆశయం కలెక్టర్ ఉద్యోగం సాధించడమే అని పేర్కొన్నారు.

## ఇందిరమ్మ మంజూరు పత్రాల పంపిణి



బెల్లంపల్లి, సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి)

బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం వినోద్ వెంకటస్వామి గారి ఆదేశాల మేరకు బెల్లంపల్లి పట్టణంలోని 15 వార్డుకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను శనివారం రోజు టేకులబస్తీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నూరి వెంకటేష్ అందజేశారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను కచ్చితంగా ఎమ్ ఎల్ ఏ గారి సహకారం తో అందజేస్తాం. బడుగు బలహీన వర్గాల కలల ఇంటిని నిజం చేయడమే మా లక్ష్యం" అని కన్నూరి వెంకటేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారి %శ్రీఖఇఃఖఅ% కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరెపల్లి వేణు, దెబ్బటి రమేష్, రాజారత్నం పాల్గొన్నారు

## ఇద్దరు రికవరీ లోను ఏజెంట్లు అరెస్టు, రిమాండ్ తరలింపు

**రికవరీ చేసిన ప్రజల డబ్బును స్వలాభంకు వాడుకున్న ఆర్డీ సిసి ఏజెంట్లు**
**రూరల్ డెవలప్మెంట్ క్రెడిట్ కార్పొరేషన్ ఏజెంట్ల నిర్వాకం**
**12.5 లక్షలు స్వాహ**
**మేనేజర్ ఫిర్యాదుతో ఇరువురి ని అదుపులోకి తీసుకొని రి మాండ్ కు తరలించిన ఆదిలా బాద్ ఒకటవ పట్టణ సీఐ బి సునీల్ కుమార్**





ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 27, (ప్రజా జ్యోతి)

అదిలాబాద్ జిల్లా తాంసి మం డల పరిధిలోని హసనాపూర్ గ్రామానికి చెందిన రాగం రమే ష్, కొండూరి రాకేందర్ లను అరేస్ట్ చేసి రిమాండ్ కు తర లించినట్లు ఒకటవ పట్టన సిఐ బి.సునీల్ కుమార్ తెలిపారు.
ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో, భుక్తాపూర్ గ్రా మానికి చెందిన బేలే రమేష్ (52 ఏళ్లు), ఆర్డీసీసీ మేనేజర్, గత 26న ఉదయం 10 గంట లకు పోలీస్ స్టేషన్కి వచ్చి రా తపూర్వక ఫిర్యాదు చేశారు.
ఈ ఫిర్యాదు వివరాలు ఇలా ఉన్నాయి. ప్రభుత్వ అనుమ తితో 2017లో ప్రారంభమైన ఆర్డీసీసీ సొసైటీలో 2021-22 సంవత్సరంలో రైతులకు 600 కుపైగా పంట రుణాలు మం జూరు చేశారు. సొసైటీకి నాలు గు ఫీల్డ్ డెవలప్మెంట్ అధికారు లను నియమించగా, వారిలో రఘం రమేష్, కొండూరి రాకేం దర్ వరుసగా బీంపూర్, తల మడుగు, తామ్సి, గాదిగూడ, ఆదిలాబాద్, ఇందర్వెల్లి, గుడి హత్నూర్, జైనూర్, నార్నూర్, ఇచ్చోడ, బజార్ హత్నూర్, సిరికొండ, ఉట్నూర్ మండలా ల్లో బాధ్యతలు నిర్వర్తించారు.
ఇదిలా ఉండగా,రఘం రమేష్ 2022 నవంబర్ నుండి 2023 మార్చి మధ్య 60మంది రైతుల వద్ద నుండి వసూలు చేసిన రూ.4,00,000/-లను సొసైటీకి చెల్లించకుండా తన అవసరా లకు వినియోగించాడు. కొం దూరి రాకేందర్ రైతుల వద్ద నుండి రూ.4,00,000/- వసూ లు చేసి, అదనంగా సొసైటీ నుండి రూ.4,50,000/- చేతి రుణం తీసుకుని మొత్తం రూ.8,50, 000/ను అక్రమం గా వినియోగించాడు. తరు వా త సొసైటీ అధికారులు రైతుల ను కలిసినప్పుడు వారు తమ రుణాలను అభివృద్ధి అధికా రులకే చెల్లించామని చెప్పారు. ఈ విషయంపై విచారణ జరిపి నప్పుడు రఘం రమేష్, కొం దూరి రాకేందర్ రాతపూర్వకం గానే డబ్బు వాడుకున్నామని అంగీకరించారు.అయినప్పటికీ సొసైటీకి తిరిగి చెల్లించకుండా తప్పించుకుంటూ వస్తున్నారు.
ఈ మేరకు ఫిర్యాదుదారుడు బేలే రమేష్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా, సొసైటీకి మోసం చేసిన ఇద్దరు అభివృద్ధి అధికా రులపై ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి వారిద్దరిని అరెస్ట్ చేసి రి మాండ్ కు తరలించడం జరి గిందని తెలిపారు.